


నీట్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 04 మే , 2025 | పేజీలు : 06


## విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకు

# ఏఐవైఎఫ్ నిరంతర పోరాటం

### సమగ్ర యువజన విధానం కోసం ఏఐవైఎఫ్ ఆవిర్భావం

### ఘనంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవంలో వక్తలు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** సమగ్ర యువజన విధానం కొరకు 1959 మే 3న డిల్లీలో ఆవిర్భవించిన సంఘం ఏఐవైఎఫ్ అని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ అన్నారు. అఖిల భారత యువజన సమైక్య 66వ వార్షికోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో జండాను ఏఐవై ఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని యువజన హక్కుల సాధనకై సామాజిక అభివృద్ధికై పాటుపడుతూ యువజన ఉద్యమాల వేదికగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ పేరబోయిన పెంటయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మండల కార్యవర్గ సభ్యులు పెరబోయిన బంగారు, రాయగిరి బాలకృష్ణ ఏఐవైఎఫ్ నాయకులు పాకల పాటి రాజు, కంబాల సత్యం, రావుల శ్రీను, పేరబొయిన రాజేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) 66వ వార్షికోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం సిపిఐ ఆఫీస్ వద్ద ఏఐవైఎప్ జండాను ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర యువజన విధానం కొరకు 1959 మే 3న డిల్లీలో ఆవిర్భవించిన సంఘం అని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కల్లేపల్లి మహేందర్, ఏఐవైఎప్ నాయకులు అనంతుల నర్సింహ్మా, సత్యనారాయణ, పేరబొయిన రాజేష్, ఉమేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునుగోడు:** విద్య వైద్య ఉపాధి హక్కుల సాధనకై అఖిలభారత యువజన సమాఖ్య నిరంతర పోరు కొనసాగిస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం ఈసంద్భంగా మండల కేంద్రంలో యువజన సంఘం జెండాను ఎగురవేశారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ మన దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదన్నారు. యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలను, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పులికరం ఆంజనేయులు, బొలుగూరి వంశీకృష్ణ, కైలాష్,తిరందాసు శ్రీనివాస్, సంపంగి కోటి ,తీర్పారి శేఖర్, తాజ్ ,శంకర్ కృష్ణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల:** యువత చెడు వ్యసనాల భారీన పడకుండా సన్మార్గంలో ముందుకు సాగాలని ఎఐవైఎఫ్ మండల అధ్యక్షులు బద్దుల శ్రీను సూచించారు. శనివారం అఖిల భారత యువజన సమైఖ్య (ఎఐవైఎఫ్) 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఎఐవైఎఫ్ జెండాను ఆయన ఎగరవేశారు. పృధ్వి, సురేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** యువత మద్యం, మత్తు పదార్ధాలకు, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థా లకు అలవాటు పడకుండా దూరంగా ఉండాలని మోటకొండూరు మండల ఎఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బోలగాని అశోక్, బీరకాయల మధులు అన్నారు. వారు శనివారం మోటకొండూరు మండల కేంద్రంలోని రెడ్డి గట్టు శేషయ్య నగర్‌లో అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ 66 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏఐవైఎఫ్ జండావిష్కరణ చేశారు. అనంతరం వారు సంయుక్తంగా మాట్లాడుతూ మోటకొండూరు మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రం 50 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డాక్టర్‌లు 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆస్పత్రిలో సరైన మందులు సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని డాక్టర్లు అందుబాటులో ఉండేటట్టు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, గొట్టిపాముల సునీల్, ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు జివికలపల్లి పాండు, ఎండి గుంశి, గట్టికొప్పుల శ్రీదర్, గడ్డం శీను, బొట్ల అశోక్, బోళ్ల నరసింహ, క్రాంతి, నాంపల్లి నరసింహ, కాంభోజు రమేష్, కిష్టయ్య, నర్సయ్య పాల్గొన్నారు.







## 340 నూతన రేషన్ కార్డులు మంజూరు



**ప్రజాపక్షం/మునుగోడు:** గత ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు చేయడంలో జాప్యం చేసింది దీంతో అర్హులైన లబ్ధిదారులు కొన్ని సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు నష్టపోయారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పథకంలో రేషన్ కార్డు లేని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని అవకాశం కల్పించింది దానితోపాటు మీ సేవ కేంద్రాలలో అర్హులైన లబ్ధిదారులు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి కొత్తగా మండలానికి వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 340 రేషన్ కార్డులు మంజూరు చేసింది మంజూరైన రేషన్ కార్డ్ దారులకు ఈ నెల నుంచి రేషన్ ద్వారా బియ్యం తీసుకునేందుకు రేషన్ షాపులను కేటాయించింది ఎన్నో ఏళ్లుగా రేషన్ కార్డు లేక నానా అవస్థలు పడ్డ లబ్ధిదారులు రేషన్ కార్డు మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

**రెండు నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు :ఏరుకొండ రాజు**

నాకు పెళ్లి అయిదు సంవత్సరాలు అయ్యింది కానీ నాకు ఇంతవరకు రేషన్ కార్డు రాలేదని ఏరుకొండ రాజు మునుగోడు అన్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తామని చెప్పడంతో ఫిబ్రవరి నెలలో మీ సేవ కేంద్రాల్లో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాను. దరఖాస్తు చేసుకున్న రెండు నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు మంజూరు చేసిందని తెలిపారు.

**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు:ఇన్‌చార్జి తాసిల్దార్ నరేష్**

అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది ఈ మేరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి మండల వ్యాప్తంగా 340 కార్డులు మంజూరు చేసింది ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సర్వే చేస్తున్నాం మే నెల చివరి వారంలో కానీ జూన్ మొదటి వారంలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తాం.

## హెడ్ కానిస్టేబుల్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ముత్తిలింగం ఇటీవల హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందడంతో అండేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆయనకు పూల మాలలు వేసి శాలవులతో ఘనంగా సన్మానించారు. అలాగే శాంతిభద్రత పర్యవేక్షణలో చక్కటి ప్రతిభ కనబరుస్తున్న ఎస్ఐ యాదయ్యను పూల మాలలు వేసి శాలవులతో ఘనంగా సన్మానించారు. ముత్తిలింగం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణయ్య, ఎర్ర జగన్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య, చెన్నయ్య, ఆనంద్, రామకృష్ణ, డావలయ్య, రవీందర్, శంకర్, వెంకటరమణ, నరసింహా, జగన్ తదితరులు పాల్గొన్నారు.



## అర్వపల్లి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**ప్రజాపక్షం/తుంగతుర్తి(అర్వపల్లి):** శ్రీయోగానంద లక్ష్మి నర్సింహస్వామి దేవాలయ నూతన కమిటితో దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు, సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల కూర్తి రాజయ్యలు అన్నారు. అనంతరం నూతన కమిటిని, డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నారగోని అంజయ్యగౌడ్, రేఖబోయలపల్లి, మడ్డి పద్మ, గూడెపు నాగరాజు, నర్సింగ శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సాహితీ సంబరాలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** మే 10, 11 తేదీలలో రెండు రోజులు నిరంతరం సాహితి కార్యక్రమాలను జయప్రదం చేయాలని మనం వికాసం వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, సుధా బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. శనివారం ప్రపంచ సాహితి సంబురాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సిఇవో కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్థసారథి ఏలూరు జిల్లాలో మహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతరించిపోతున్న కళలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి వీరచారి, ఎస్కె హమీద్‌ఖాన్, జ్వాలా గిరిష్, దురుసోజు శ్రీనివాస్ చారి, బుర్రి వెంకటేశ్వర్లు, అబ్రహం పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పాడిగెదే మృతి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో పాడి గేదే మృతి చెందింన సంఘటన శనివారం చోటు చేసుకుంది. బాధిత రైతు చిన్నబోయిన ప్రహాలాద తెలిపిన వివరాల ప్రకారం రోజువారీగా శనివారం ఉదయం పాడి గేదె మేతకు వెళ్లి మేసుకుంటూ నిన్న రాత్రి వచ్చిన ఈదురు గాలులకు పొలంలో సర్వీస్ వైరు తెగి పడడంతో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగకి తలిగి పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందిందని రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. గేదె విలువ సుమారుగా రూ.80,000 విలువ ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకొని నష్ట పరిహారం ఇవ్వాలని బాధిత రైతు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## యాదాద్రి సహకార సంఘం సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/భువనగిరి** : గత రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసి వినియోగదారులకు ఎంతో సేవలు అందించిన యాదాద్రి సహకార సంఘం సేవలు అభినందనీయమని జిల్లా కోపరేటివ్ అధికారి మురళి రమణ తెలిపారు. శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం పురస్కరించుకొని భువనగిరి పట్టణంలో గల యాదాద్రి కోపరేటివ్ సహకార సంఘాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే రెండు శాఖలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎంతో సేవలు అందించడం అభినందనీయమని గతంలో సహకార సంఘాలది ప్రాధాన్యత ఎక్కువ ఉండేదని కమర్షియల్ బ్యాంకులు వచ్చిన తర్వాత కొంతవరకు సహకార సేవలు తగ్గాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ పూల శ్రీనివాస్ మాట్లాడుతూ 13.51 కోట్ల డిపాజిట్లు సేకరించి, 8.51 కోట్ల వరకు అప్పులు ఇచ్చామని ప్రస్తుతము ఆర్టిజిఎస్ ఇంటర్నెట్ సేవలను అందిస్తున్నామని, త్వరలోనే క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు మరింత సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి గోల్కొండ రాంబాబు, వైస్ చైర్మన్ పోతంశెట్టి రవీందర్, డైరెక్టర్లు రేకల అంజయ్య, డి.జగన్మోహన్ రెడ్డి, కడప గోస్కొండ సంజీవరావు, బచ్చు శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పివిఆర్ చేతన విద్యార్థులకు ఎమ్మెల్యే ఘన సన్మానం



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** 2024/25 విద్యాసంవత్సర పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన నార్కట్‌పల్లి పట్టణంలోని పి.వి.ఆర్. చేతన పాఠశాల విద్యార్థులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం అభినందించి శుభాకంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మీ భవిష్యత్ కొరకు నిరంతరం శ్రమించిన తల్లిదండ్రులు, మీ గురువుల వల్ల ఇట్టి అధ్బుతమైన విజయాలను సాధించారు. పదోతరగతి ఫలితాల్లో పి.వి.ఆర్. చేతన పాఠశాలకు చెందిన ఆకవరం దీరజ్ 574, నాగోజు కీర్తి 559, ప్రతి ముగ్గురిలో ఒక్కరు 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులందరికి జ్ఞాపికలను అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా. పుచ్చాకాయల వెంకట్‌రెడ్డి నకిరేకల్ నియెజకవర్గ ప్రాంతంలోనే అత్యధిక మార్కులు సాధించినందులకు విద్యార్థులకు , తల్లిదండ్రులకు , ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపి రెడ్డి, రాష్ట్ర నాయకులు శంభు లింగారెడ్డి , ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు రఘుపతిరెడ్డి, ఉమారాజ్ జ్యోతి, కాంగ్రెస్ నాయకులు మాదాసు నర్సింహ్మా, విద్యార్థులు పాల్గోన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/చండూరు:** ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం అని ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు మున్సిపాలిటీలో రెండు సంవత్సరముల వరకు ప్రతి నెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యం తో 17వ నెల నిత్యవసర సరుకులను శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ,ప్రధాన కార్యదర్శి కోడి అరుణ దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంత వరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వార నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో అదర్శవంతంగా జీవిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రాన్సిపాల్ వెంకటేశ్వర్లు , కోడి ప్రీతి, కోడి శృతి, జెల్ల వివేక్ , జెల్ల ధీరజ్ , బోడ యాదయ్య , బుషిపాక యాదగిరి, బోడ విజయ్ ,గోపి తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదిగా ఇటికాల చిరంజీవి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : తెలంగాణ బార్ కౌన్సిల్ న్యాయవాదిగా నమోదు చేసుకొని తెలంగాణ హైకోర్టులో ప్రమాణ స్వీకారం చేసిన మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి న్యాయవాదిగా రాణించాలని పలువురు మన స్ఫూర్తిగా కోరుకుంటు శుభాకాంక్షలు తెలిపారు.

## గాలికి కూలిన దొండ పందిరి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని అబ్బనోనిగూడెంలో శుక్రవారం సాయంత్రం వచ్చిన ఈదురుగాలితో కూడిన అకాల వర్షానికి అబ్బన మోని యాదయ్య అనే రైతుకు చెందిన దొండ పందిరి పై పక్కనే ఉన్న వేప చెట్టు కూలడంతో నూతనంగా సుమారు రూ. 6 లక్షలతో ఏర్పాటు చేసిన దొండ పందిరి మొత్తం కుప్పకూలింది. రెండు నెలల క్రితమే నిర్మించిన దొండ పందిరి ఒక్క గాలివానతో కుప్ప కూలడంతో రైతు యాదయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. లక్షలు అప్పులు తెచ్చి దొండ పందిరి నిర్మించుకున్న రైతు యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.





## జాకీర్ హుస్సేన్ వర్థంతి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** భారత 3వ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ వర్ధంతిని శనివారం సూర్యాపేట అవాజ్ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మైనార్టీ నాయకులు, న్యా యవాది ఎండి ఖాలేద్ అహ్మద్, కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి కోట గోపి లు మాట్లాడుతూ హుస్సేన్ 23 సంవత్సరాల వయసులో డిల్లీ దగ్గర ఒక జాతీయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించి దానికి జామియా మిల్లీయా ఇస్లామియా అనే పేరు పెట్టాడు. ఇతను విత్తశాస్త్రంలో పిహెచ్‌డి చేసేందుకు బెర్లిన్ విశ్వ విద్యాలయానికి (జర్మని) వెళ్లి జీవితగాథ, కవితాసంగ్రహాలను క్రొడికరించారు. ఈ కార్యక్రమంలో గయాసుద్దీన్, నర్సింహారావు, అల్‌రహీం, సయ్యద్ ఫసి పాల్గొన్నారు.

## యువతకు విద్య, వైద్య ఉపాధి అవకాశాలు కల్పించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** యువతకు విద్య, వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించాలని మత చందాసవిధానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ సందర్భంగా కామ్రెడ్ ధర్మబిక్షం భవనం ముందు ఏఐవైఎఫ్ మాజీ నాయకులు దంతాల రాంబాబు జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్‌కుమార్, బూర సైదులు, నిమ్మల ప్రభాకర్, యువజన నాయకులు తాళ్ల సైదులు, నాగరాజు, నిమ్మల శేఖర్, దేశగాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కాంగ్రెస్ పెద్దపీట



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న, పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం ఐఎన్‌టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయంలో వారు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఐఎన్‌టీయూసీ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. దేశంలో ఐఎన్‌టీయూసీ అతి పెద్ద కార్మిక సంఘం అన్నారు. ఐఎన్‌టీయూసీ కార్మికుల పక్షాన పోరాడి ఎన్నో విజయాలు సాధించిందన్నారు. కార్యక్రమంలో పెరిక వెంకటేశ్వర్లు, మెరుగు శ్రీనివాస్, పైడిమర్రి నరసింహారావు, రాములు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రథోత్సవం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : మండల కేంద్రం లోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ రామలింగేశ్వర రథోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సిఎం సహాయ నిధిని సద్వినియోగం

**ప్రజాపక్షం/చండూరు:** సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని బంగారిగడ్డ మాజీ ఎంపిటిసి పల్లె వెంకన్న అన్నారు. మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో బంగారిగడ్డకు చెందిన పాల్వాయి జైపాల్‌రెడ్డికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు ఇర్గి రాజు, సుంకరి నర్సింహ్మా, బోయపల్లి రాములు , సుంకరి శివనారి ,బోయపల్లి సైదులు , బొడ్డు ప్రభాకర్ , ఇరిగి నర్సింహ్మా, మొగుదాల లింగయ్య పాల్గొన్నారు.

## ఎల్ఈడి వీధిలైట్లు మంజూరు



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలం బంగారిగడ్డ గ్రామానికి మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో 28 ఎల్ఈడి వీధి లైట్లు మంజురు కావడంతో శనివారం బంగారిగడ్డ మాజీ ఎంపిటిసి పల్లె వెంకన్న గ్రామ పంచాయితీకి అందజేశారు. బంగారిగడ్డ గ్రామానికి అడిగిన వెంటనే వీధి లైట్లను మంజూరు చేయించిన ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి గ్రామ కాంగ్రేస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ మాజీ జిల్లా కార్యదర్శి ఇరిగి రాజు,సీనియర్ నాయకులు సుంకరి నర్సింహ్మా, సుంకరి శివనారి, బోయపల్లి సైదులు ,బొడ్డు ప్రభాకర్ ,ఇర్గి నర్సింహ్మా,గ్రామ పంచాయితి సిబ్బంది దేశిడి షరత్ ,నాంపల్లి శంకర్ , ఇర్గి సైదులు తదితరులు

## ఈదురుగాలుల బీభత్సం



**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని కొరటికల్ గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన ఈదురుగాలుల వర్షానికి మందుల అంజయ్య, చిలక రాజు శంకరయ్య, కొల్లేటి శంకరయ్య, ఎల్లంకి రవీందర్ వారితో పాటు మరికొంతమంది ఇండ్ల పై కప్పు రేకులు భారీగా వేసిన ఈదురుగాలుల బీభత్సానికి పై కప్పు రేకులు లేచిపోయాయి ఆ గ్రామానికి సరఫరా అయి విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ఆ గ్రామం రాత్రి మొత్తం అంధకారంలో ఉండిపోయింది విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు రేకులు లేచిపోయిన ఇండ్లను పరిశీలించారు.

## టిజి ఐసెట్ 2025 దరఖాస్తు గడువు పెంపు

**ప్రజాపక్షం / నార్కట్‌పల్లి**: ఎంబీఏ, ఎంసీఏ అడ్మిషన్ల కొరకు నిర్వహించే టీజీ ఐ సెట్ 2025 దరఖాస్తు కై గడువును ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్లైన్ ద్వారా మే 10 వరకు పొడగిస్తున్నట్లు కన్వీనర్ ఆచార్య అల్వాల రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు ఈ కోర్సుకై 51,857 అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు.

# రైతులు ఆందోళన చెందవద్దు : రావుల

**ప్రజాపక్షం/ నాంపల్లి:** మండలంలోని మల్లపురాజుపల్లి, పసునూరు, తుంగపాటి గౌరారం, తిరుమలగిరి, వద్దేపల్లి, ముష్టిపల్లి గ్రామ శివారుల్లో కురిసిన భారీ వాడగండ్ల వర్షం కురవడంతో మునుగోడు నియోజకవర్గం ఆ హార్టికల్చర్ ఆఫీసర్ రావుల విద్యా సాగర్ ఆయా గ్రామాలను సందర్శించి నష్టపోయిన రైతుల తోటలను పరిశీలించారు.అనంతరం మండల వ్యాప్తంగా వర్షానికి దొండకాయ తోటలు సుమారు 300 ఎకరాలు, నిమ్మ తోటలు 30 ఎకరాలు, మామిడి 10 ఎకరాలు, దోస 10 ఎకరాలు , మునగ 5 ఎకరాలు ఇతర కూరగాయలు సుమారు 10 ఎకరాలు మరియు వరి 20 ఎకరాల మేర నష్టం జరిగింది అని ప్రాథమిక అంచనా వేసి జిల్లా కార్యాలయం కు నివేదిక పంపారు. నష్ట పోయిన రైతులు



తమ పాసుపుస్తకం, ఏ సర్వే నెంబర్‌లో, ఏ పంట ఎంత నష్ట పోయారో వాటి వివరాలు ఎఈఓ ల దగ్గర నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ క్షేత్ర పర్యటన కార్యక్రమం లో మునుగోడు నియోజకవర్గం హార్టికల్చర్ ఆఫీసర్ రావుల విద్యా సాగర్ గారు, తుంగపాటి గౌరారం క్లస్టర్ ఏఈఓ జగన్ గారు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు

**ప్రజాపక్షం/మోతె:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శనివారం మోతె మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పి ఎక్కడ కూడా చెప్పిన మాట ప్రకారం ఇండ్లు ఇవ్వడం లేదని అన్నారు. గతంలో ప్రజా పాలన గ్రామ సభలలో అర్హుల జాబితా చాంతాడంత ప్రకటించి ఇండ్లు ఇచ్చే నాటికి గ్రామానికి కేవలం 10 నుండి 20 వరకు మాత్రమే ఇళ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. అర్హులందరికి ఇండ్లు ఇస్తామని చెప్పి, నేడు అనర్హులకు కూడా ఇండ్ల జాబితాలో పేర్లు వస్తున్నాయని, నిరుపేదలకు ఇండ్ల ఎంపికలు ప్రాధాన్యత ఇస్తామని చెప్పి నేడు వారిని విస్మరిస్తున్నారని అన్నారు. ఇల్లు రాలేదని అడిగితే మీరు కాంగ్రెస్ పార్టీ కాదుగా అందుకే మీకు ఇవ్వం అని అంటున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటి చెప్పిందే ఇష్టానుసారంగా



వ్యవహరిస్తూ అనర్హులను ఎంపిక చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, సిపిఎం నాయకులు కోట గోపి, జె.నర్సింహరావు, దోసపాటి శ్రీను, చర్లపల్లి మల్లయ్య, పద్మ, లీల, సుందరి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అత్మకూర్ మండలం నెమ్మికల్ ఐకెపి కేంద్రాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి సందర్శించారు. ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కాంటాలు వేయకుండా జాప్యం చేస్తున్నారని, దీని మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.

### దివంగత ఎంపి జైపాల్‌రెడ్డి చొరవతోనే

# మినీ రవీంద్రభారతి శంకుస్థాపన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడలో నిర్మితమైన మినీ రవీంద్రభారతిని అప్పటి దివంగత నేత ఎంపీ జైపాల్‌రెడ్డి కృషి ఫలితంగానే శంకుస్థాపన జరిగిందని, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ పాలనలో అంచెలంచెలుగా మినీ రవీంద్రభారతిగా నిర్మాణం పూర్తికాగా బీఆర్ఎస్ పారీట నాయకులు తామేదో గొప్ప పని చేసినట్లుగా తమ నాయకుడు కేసీఆర్ వల్ల అది నిర్మితమైందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మినీ రవీంద్ర భారతి ఎదుట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వాళ్లు ఇదే వేదికగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిపై అవాకులు చవాకులు పేలుతూ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఇతర నాయకులు వారు చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. అదే విధంగా మినీ రవీంధ్రభారతిని 2006లో కాంగ్రెస్ పార్టీ దివంగత ఎంపీ జైపాల్‌రెడ్డి తీసుకొచ్చిన నిధులతో శంకుస్థాపన చేసి దాని నిర్మాణం ప్రారంభించారని అన్నారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి రూ.1.30లక్షల నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. మిగిలిన మొత్తాన్ని టీఎఫ్‌యుఐడీసీ నిధుల ద్వారా నిధులను తీసుకొచ్చి



దాదాపు రూ.9కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు బిల్లులు ఎక్కువగా రాయించుకోని నాసిరకం పనులు చేశారన్నారు. సెంట్రల్ ఏసీ చేయించానని గొప్పగా చెప్పుకున్నారని కాని ఇటీవల జరిగిన ఉద్యోగి పదవీ విరమణ కార్యక్రమంలో కూలర్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. క్యాంప్ ఆఫీస్ కేసీఆర్, భాస్కర్‌రావు సొతుత కాదని తెలంగాణ ప్రజల ఆస్తి అని అన్నారు. కార్యక్రమంలో డిసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, జడ్పీటీసీ నాగునాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్, నాయకులు దేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్,పాతూరి ప్రసాద్, బండి యాదగిరిరెడ్డి, రుణాల్‌రెడ్డి, రవినాయక్, కొమ్మన నాగలక్ష్మి , పందిరి అనిత, ఆలగడప గిరిధర్, జావిద్, యాదగిరి, గుంజ శ్రీను, చల్లా వెంకన్న, జాని, అమృతరెడ్డి, సలీం, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి బాలికలకు ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి మండలంలోని జలాల్పురం గ్రామంలో కేజీబీవీలో చదువుతున్న బాలికలకు వేసవిలో పెయింటింగ్, డ్యాన్స్, మ్యూజిక్, కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లిష్, యోగా, స్పీడ్ మ్యాథ్స్, ఇండోర్ అవుట్డోర్ ఆటలు వంటి వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనునట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ మే 5 నుంచి 20 వరకు కొనసాగనుంది. విద్యార్థులకు ఉచిత వసతి సౌకర్యం కల్పి స్తారు. రెసిడెన్షియల్ పద్ధతిలో జరిగే ఈ శిక్షణకు జిల్లాలోని 6 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న ఆసక్తి ఉన్న కేజీబీవీ బాలికలు శిక్షణకు హాజరుకావచ్చు. ఈనెల 4వ తేది వరకు శిబిరంలో పేర్లు నమోదు చేసుకోవచ్చని డీఈవో బి.భిక్షపతి తెలిపారు.

## కులగణన చరిత్రాత్మకం





**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేస్తామని చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర నాయకులు కంచుకొమ్ముల వెంకట్, దాసరి వెంకన్న, బండవల్లి శ్రీనివాస్, వాసుదేవ్, కొడి లింగయాదవ్, వెంకటేశ్వర్లు, ఎలగందుల వెంకటేశ్వర్లు, బంటు నాగేందర్, జక్కుల రామచందర్, గంగాధర జానకిరాములు, తండు కృష్ణ, శీలం శ్రీను, భరత్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మఠ్రిగూడ:** భారతీయ జనతా పార్టీ ముద్దుబిడ్డ బీసీల అయినటువంటి భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం భారతదేశంలో జనగణతో పాటు కులగణన కూడా నిర్వహించాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మోడీ చిత్రపటాన్నికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పందులు రాములు,శ్రీనివాస్ రావు,గ్యార యాదగిరి,జిల్లాకులు సైదులు, వెంకటేష్,ప్రదీప్ రెడ్డి,నరసింహ చారి పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్స్ అందజేత



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండలంలో సెల్ ఫోన్ పోగొట్టుకున్నటువంటి వ్యక్తులు ఫిర్యాదు ఇవ్వగా వాటిని సిఈఐఆర్‌లో ట్రాకింగ్ చేసి మొత్తం 11 ఫోన్‌లోని రికవరీ చేసి వారి వారి ఫోన్లను వారికి అందజేశామని స్థానిక ఎస్సై జగన్ తెలిపారు. ఫోన్లు పోయిన వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లయితే సిగ్నల్ ఆధారంగా సెల్ ట్రాక్‌లో పెట్టి లబ్ధిదారునికి అందజేస్తామని అన్నారు. ఎస్సై పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## బీచుపల్లిలో ఘనంగా పూజలు

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** ఎర్రవల్లి మండలం బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా శేష పూ జలు నిర్వహించారు. సమీపంలోని



కృష్ణ పవిత్ర జలాలతో స్వామి వారికి అభిషేకం మంగళహారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి ఇచ్చిన భక్తులతో దేవాలయం కిటకిటలాడింది.

# యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

**-ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం పోరాటం**
**-ఘనంగా ఎఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం**



**ప్రజాపక్షం/ఖమ్మం :** దేశ జనాభాలో సగ భాగం కలిగిన యువశక్తిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ ఆరోపించారు. ప్రపంచ దేశాలు యువశక్తిని వినియోగించుకుని పురోగమిస్తుంటే భారతదేశం మాత్రం తిరోగమనంలో ఉందని ఆయన తెలిపారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఏఐవైఎఫ్ పతాకాన్ని రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ యువశక్తిని అతిపెద్ద మానవ వనరుగా ఉపయోగించుకోవాల్సిన పాలకులు పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ఉద్యోగాలు కల్పించక పోగా ఉపాధి రంగాన్ని నిర్వీర్యం చేసి దేశాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెడుతున్నారన్నారు. ఉద్యోగం లేని వారు ఒక రకమైన ఇబ్బందులు పడుతుంటే ఉద్యోగాల్లో ఉన్న వారికి సైతం భద్రత కరువైందన్నారు. ఉపాధి అవకాశాల కోసం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగమా లేదా జైలా అని తేల్చుకునే రీతిలో ఉద్యమించనున్నామన్నారు. జాబ్ ఆర్ జైల్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మరో పక్క యువ మెదళ్లలో మత ఉన్మాదాన్ని ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, విశ్వ హిందూ పరిషత్ లాంటి మత సంస్థలు నూరిపోస్తున్నాయని ఆయన తెలిపారు. వామపక్ష భావజాలాన్ని పెంపొందించడంతో పాటు ఉపాధి కల్పన రంగాలను మెరుగుపరిచేందుకు ఏఐవైఎఫ్ పోరాడుతుందని ఆయన తెలిపారు. భారతదేశంలో ఉద్యమ చరిత్ర కలిగిన ఏకైక సంఘం అఖిల భారత యువజన సంఘం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దోజు శ్రావణ్‌కుమార్, సహాయ కార్యదర్శి మామిళ్ల శ్రీనాథ్‌రెడ్డి, మల్లేబోయిన ఉపేందర్, ఉపాధ్యక్షులు రవి, నాయకులు మహేష్, దశరథ్, గణేష్, హరి, సాయి, వెంకటేష్, అజయ్, కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ఉద్యమ దిక్సూచి అంజాన్

**-ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి**

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారతదేశ రైతాంగ ఉద్యమం దిక్సూచిగా అతుల్‌కుమార్ అంజన్ పని చేశారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి తెలిపారు.భారతదేశ రైతాంగ సమస్యలపై అవగాహన కలిగి సమస్యల పరిష్కారానికి పోరాడిన మహోన్నతుడని ఆయన తెలిపారు. అతుల్‌కుమార్ ఏఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో రైతాంగ సమస్యల పరిష్కారానికి ఏఐకెఎస్ నేతృత్వంలో అంజన్‌కుమార్ సుదీర్ఘ కాలం పోరాటాలు నిర్వహించారన్నారు. సంక్షోభంలో కూరుకుపోతున్న వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు పాలకులు చేపట్టాల్సిన చర్యలను వివరించడంతో పాటు వాటి సాధనకు ఉద్యమ మార్గాన్ని ఎంచుకున్నారని జితేందర్‌రెడ్డి తెలిపారు. భారతదేశంలో నూటికి 60 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగ పరిరక్షణకు పోరాడటమే ఆయనకు ఇచ్చే సరైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి వెంకట రెడ్డి, జిల్లా సమితి సభ్యులు బోడా వీరన్న, నాయకులు పోటు పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# కొంగర అప్పయ్య సేవలు మరవలేనివి





**ప్రజాపక్షం/బోనకల్:** సిపిఐ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు,మాజీ సర్పంచ్ కొంగర అప్పయ్య సేవలు మరువలేనివని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో కొంగర అప్పయ్య 26 వర్ధంతిని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ముందుగా పార్టీ పతాకాన్ని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు పారుపల్లి రాఘవులు ఆవిష్కరించారు. స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ 1969లో తుఫాన్‌తో బ్రాహ్మణపల్లి గ్రామం పూర్తిగా మునిగిపోయిందని, తిరిగి మరల గ్రామానికి నిర్మించడంలో ఆయన కృషి ఏనలేనిదని అన్నారు. బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జైలు జీవితం గడిపిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. నల్లమల గిరిప్రసాద్, వాసిరెడ్డి వెంకటపతి, రావెళ్ల జానకీరామయ్య, తమ్మారపు గోవిందు, నల్లమల సత్యంల అడుగుజాడల్లో బ్రాహ్మణపల్లిని సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు పాలన అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు,మాజీ ఎంపిటిసి కొంగర రామారావు, కొంగర కృష్ణయ్య, ఏలూరి రమేష్, వంగాల హన్మంతరావు, సహాయ కార్యదర్శి చావా గోపాలకృష్ణ, మందడపు కృష్ణయ్య, మందడపు వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు నర్వోత్తమరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వంగాల రామారావు, టిడిపి కొంగర జగన్, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**-ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆర్థికసాయం**

అప్పయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొంగర రామారావు, కొంగర కృష్ణయ్య చేతుల మీదుగా బ్రాహ్మణపల్లిలోని జడ్పిహెచ్ఎస్ ప్రాథమికోన్నత పాఠశాల, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు రూ. 3 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

# ఘనంగా ఐఎన్‌టియుసి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** జేవిఆర్ ఓసి నందు ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రెటరీ ఎన్. రామారావు ఆధ్వర్యంలో డా.సంజీవ రెడ్డి ఆశీస్సులతో, సెక్రటరీ జనరల్, మినిమం ఏజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు జేవిఆర్ ఓసి నందు శనివారం ఐఎన్‌టియుసి జెండాను ఆవిష్కరించి, ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో రావి నాగేశ్వరావు,సెంట్రల్ సెక్రెటరీ, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, సెంట్రల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సీతారామరాజు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు కోటేశ్వరరావు, సురేష్ బుల్లెట్, ఐ వి రెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ సుదర్శన్, టెంపుల్ కమిటీ మెంబర్ తిరుమల రావు, మేకల సందీప్, క్యాంటీన్ కమిటీ మెంబర్ రామచందర్, శ్రీకాంత్, బాలకృష్ణ, కొమరయ్య, ఐఎన్‌టియూసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గృహకల్ప ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలి : సిపిఐ



**ప్రజాపక్షం/ఖమ్మం :** రాజీవ్ గృహకల్ప ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం డిమాండ్ చేశారు. నగరంలో ఇండ్లు లేక నిరుపేదలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం పేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పేదలకు పంపిణీ చేయాలన్నారు. శనివారం నగరంలోని 32వ డివిజన్ మహాసభ జహీర్‌పుర తండాలో దోన్‌వాన్ సురేష్ అధ్యక్షతన జరిగింది. సభలో సలాం మాట్లాడుతూ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన భవనాలు శిథిలమవుతున్నాయన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించకుండా పంపిణీ చేయాలన్నారు. నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించనున్నట్లు సలాం తెలిపారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలన్నారు. సిపిఐ 100వ సంవత్సరంలోని అడుగిడిన సందర్భంగా వాడవాడలా శత వసంతాల సభను నిర్వహించాలని ఆయన కోరారు. మహాసభలో డివిజన్ కార్యదర్శిగా దోన్‌వాన్ సురేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, నగర నాయకులు భూక్యా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో





**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు రైతులకు తీసుకువచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ ఎదుట విజయవాడ రోడ్డు నందు శనివారం రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ రైతాంగం ఇబ్బందుల్లో ఉంటే అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైందని కాదని అన్నారు. వ్యవసాయ మార్కెట్‌కు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎటువంటి రాజకీయ వత్తిళ్లు లేకుండా రైతులందరి నుండి సమానంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు అండగా సిపిఎం పార్టీ ఉంటుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మి భార్గవి అక్కడికి చేరుకున్న ఆందోళనకారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వటంతో రాస్తారోను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, మందా సైదులు, పట్టణ కార్యదర్శి పడకంటి మురళీ, పాపినేని రామనర్సయ్య, తేలపోలు రాధాకృష్ణ,, ఊట్ల శంకరావు, పుచ్చకాయల కిషోర్, రైతులు పాల్గొన్నారు.

# ఎండల్లోనూ నిండుకుండల్లా చెరువులు



**ప్రజాపక్షం/కల్లూరు:** ఎన్ఎస్పి కాలువలు సాగర్ జలాలు విడుదల చేయడంతో కల్లూరు మండలం పరిధిలోని పలు చెరువుల్లో రైతులు, ప్రజాప్రతినిధులు, ఆయకట్టు చిన్న, సన్న కారు రైతులు అధికారుల చొరవతో చెరువులను నింపుకున్నారు. దీంతో మండు వేసవి లోను పోచవరం, కల్లూరు, లోకవరం, కొర్లగూడెం, పాయపూర్, పెద్ద కోరుకొండి, ముచ్చవరం, తాళ్లూరు వెంకటాపురం, వెన్నవల్లి, చెన్నూరు, చంద్రు పట్ల, బత్తులపల్లి తదితర గ్రామాలకు చెందిన చెరువులు నిండుకుండలా ఉన్నాయి. గ్రామాల్లోని చెరువులు నిండుకుండల్లా ఉండడం వలన పశువులు దాహార్తిని తీర్చుకోవడానికి ఈ జలాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అని పాడి పోషకులు పేర్కొంటున్నారు. మరో వైపు చెరువుకు దగ్గరలోనే ఉన్న తోటలు పంట పొలాల్లోని బోర్లలో నీటిమట్టం తగ్గకుండా ఉందని అన్నదాతలు సంతోషంగా ఉన్నారు. అదే విధంగా సమీపంలోనే చెరువుల ఆయకట్టు పరిధిలో పంట పొలాలు కూడా పూర్తి స్థాయిలో అయిపోవడం వలన పచ్చగడ్డి ఏపుగా ఉండటంతో మంచిగా మేత దొరుకుతుంది. చెరువులోని నిండు కుండల్లా ఉండడం వలన ఇటు పశువులకు మరోవైపు చేపల పెంపకం దారులు, రైతులు, పాడి పోషకులు సంతోషంగా ఉన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భట్టి







**ప్రజాపక్షం/ఖమ్మం :** మండలంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేశారు. తొలుత రూ.83 లక్షలతో మల్లన్న పాలెం లో ఉన్న శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఆ తరువాత బాణాపురం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా వరకు రూ.8.50 కోట్ల వ్యయం తో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు భట్టి శంకుస్థాపన చేశారు. అదే విధంగా నాచేపల్లి నుంచి బాణాపురం తండా వరకు రూ. 6. 70 కోట్ల తో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆ తరువాత మండలం లోని 27 గ్రామాల్లో నిర్మించనున్న అంతర్గత రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా డైరీ ని ఆయన ప్రారంభించారు. ఆ తరువాత మండల కేంద్రమైన ముదిగొండ లో రూ.2 కోట్ల వ్యయం తో నిర్మించనున్న 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం కు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిఐ ఓ మురళి, తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, ఎంపిడిఓ శ్రీదర్ స్వామి, ఎంపిఓ వాల్మీకి కిషోర్, మండల కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని రమేష్, బుల్లెట్ బాబు, పసుపులేటి వెంకట్, బిచ్చాల బిక్షం, పసుపులేటి దేవేందర్, మహ్మద్ అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు, ప్రముఖ న్యాయవాది గురుప్రసాద్ మృతి

**-సంతాపం తెలిపిన పువ్వాడ, కూనంనేని**

**-నేడు కొత్తగూడెం మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ యోధులు, ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావు 93 అనారోగ్యంతో శనివారం విశాఖపట్నంలో మృతి చెందారు. గురుప్రసాద రావు మృతి పట్ల సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు, కొత్తగూడెం తాలూకాకు అనేక దశాబ్దాలపాటు కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించి ప్రజలకు, కార్మికవర్గానికి, రైతాంగానికి గురుప్రసాద్ సేవలందించారని, పాల్వంచ, కొత్తగూడెం, పినపాక, బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతంలో పార్టీ విస్తారణకు కృషిచేశారన్నారు. న్యాయవాదిగా అన్యాయానికి గురవుతున్న పేదవర్గాలకు అండగా నిలిచారని కొనియాడారు. ఆదివారం గురుప్రసాద్ మృతదేహాన్ని వైద్యవిద్యార్థులకు పరిశోధన నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించనున్నట్లు కూనంనేని తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్థం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవంలో గురుప్రసాద్ పార్థివదేహాన్ని ఉంచనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు.

# గోదావరి జలాల సాధనకోసం భారీ ప్రదర్శన

**-హాజరైన మాజీ ఎమ్మెల్యే,**
**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి**
**-ముగ్గురు మంత్రులు ఉండి**
**జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తారా**






**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల సాధన కోసం పోరాటం ఉధృతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శనివారం నాడు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని,పాత డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం పాత బస్ డిపో నుంచి పద్మశాలి కళ్యాణ మండపం వరకు వందలాది మందితో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మచ్చ వేంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రాజెక్టు కోసం సాగు భూములు ఇచ్చిన రైతులకే సాగునీరు ఇవ్వకుండా చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టు డిజైన్లు ఎవరి ప్రయోజనం కోసం మారుస్తున్నారని ప్రశ్నించారు. మంత్రి భూములకోసం జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తారా అని అన్నారు. డిజైన్ మార్చడం వల్ల జిల్లాలో నిర్మించ తలపెట్టిన రిజర్వాయర్లు లేకుండా పోయాయని ఇది జిల్లా ప్రజలకు చేసిన తీరని అన్యాయమని అన్నారు. జిల్లా రైతాంగం రాజకీయాలకతీతంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ, కొత్తగూడెం జిల్లాకు అన్యాయం జరుగుతుంటే జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న చెరువులన్నింటికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటి సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, డిస్ట్రిబ్యూటరీ కాల్వలను పూర్తి చేయాలని, జిల్లా రైతాంగానికి నీళ్ళు ఇవ్వకుండా తరలిస్తే చూస్తూ ఊరుకోమని జిల్లా వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య,కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, కొండపల్లి శ్రీదర్, ఎస్ఏ నబి, గడ్డం స్వామి, నిమ్మల వేంకన్న, భూక్యా రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు, ముదిగొండ రాంబాబు, యాసా నరేష్, సత్రపల్లి సాంబశివరావు, మోరంపూడీ శ్రీనివాసరావు, మండల కార్యదర్శులు కొమరం కాంతారావు, ఆలేటి కిరణ్, ఈసం నర్సింహారావు, పాకాల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# పులి కనకదుర్గయ్యకు పలువురి నివాళి



**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ మండల పరిదిలోని రామచంద్రాపురంలో శనివారం జరిగిన పులి కనకదుర్గయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు పాల్గొన్నారు. కనకదుర్గయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసన సభ్యురాలు బాణోత్ చంద్రావతి, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతురావు, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, రైతుసంఘం రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, రాష్ట్ర మార్క్‌ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ప్రజాపక్షం ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరోచీఫ్ ఏనుగు వెంకటేశ్వరరావు, ప్రజాపక్షం జిల్లా ఏడివిటి టికె ప్రసన్నన్, బాణోత్ రామ్మూర్తి, తల్లాడ, వైరా, కొణిజర్ల, ఏన్కూర్ మండలాలకు చెందిన పలువురు రాజకీయ పార్టీ నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, తల్లాడ, వైరా, కొణిజర్ల, ఏన్కూర్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు పాల్గొని కనకదుర్గయ్య చిత్రపటానికి నివాళులుర్పించారు.

# ఘనంగా 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని ఏదులాపురంలో అఖిల భారతయువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన రాష్ట్ర సమితి సభ్యుడు ఘనపరపు ఉపేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ...దేశానికి వెన్నుముకైన యువత సమాజంలో జరిగే అన్యాయాలపై గలమెత్తి నివారించాల్సిన బాధ్యత ఉందన్నారు. విద్యా ఉపాధి వైద్యం అనే అంశాలపై నిరంతరం పోరాటం చేసే యువజన సంఘానికి చెందిన ప్రతి ఒక్క యువకుడు ఒక మిలిటేంట్ నాయకుడిగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, అఖిల భారత యువజ సమాఖ్య జిల్లా సహాయకార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, సిపిఐ నాయకులు వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, మిడకంటి పెద్ద వెంకట్‌రెడ్డి, గణపరపు నాగయ్య, గురవయ్య, శ్రీను, కోటయ్య, నాగయ్య, యువజన సంఘం సభ్యులు కిరణ్, ఉపేందర్, అఖిల్, రమేష్, రవి, సాయి, ప్రదీప్, సురేందర్, మహేష్, రఫీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్లు కొనుగోలులో నిర్లక్ష్యం విడనాడాలి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** వడ్లు కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని అఖిల భారత రైతుకూలీసంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం అన్నారు. మండలపరిదిలోని గుబ్బగుర్తి, మల్లుపల్లి లో శనివారం రైతుల కల్లాల వద్దకు పోయి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో గోనెసంచులు అందించడంలో విఫలమయిందని, హమాలీల కొరత తీవ్రంగా ఉందని దీనివలన రైతులు పండించిన ధాన్యాన్ని రోజుల తరబడి కేంద్రాల్లోనే ఉంచాల్సి వస్తోందని అన్నారు. సన్నవడ్లకు రూ 500 బోనస్ ఇస్తామని చెప్పి కనీసం ధాన్యాన్ని కాంటాలు వేయించి మిల్లులతకు తరలించలేని పరిస్థితి దాపురించిందని దీని వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులకు గోనెసంచులు అందించి హమాలీలను ఏర్పాటుచేసి లారీలను కూడా వెంటనే ఏర్పాటు చేసి ధాన్యాని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుసంఘం మండల కార్యదర్శి పఠాన్ ఖాసింఖాన్, చల్లా ఉపేందర్, రైతులు ధరావత్ లాలు, చింతల వెంకన్న, చింతల నరసింహా, బాణోత్ భీమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ వర్షపు నీటిచుక్కను ఒడిసి పట్టేందుకే ఇంకుడుగుంతలు

**-పలుగు, పారా పట్టి ఇంకుడుగుంత తవ్విన కలెక్టర్**
**-తట్ట ఎత్తిన అదనపు కలెక్టర్, అధికారులు**





**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టేందుకే ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం బూర్గంపాడు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో ఆయన పలుగు పారా పట్టి ఇంకుడు గుంత తవ్వారు. ఈ పర్యటనలో భాగంగా జల్ సంచెయ్ జెన్ భాగీ దారిలో ప్రతి ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు, పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని తవ్వడం ప్రారంభించారు. కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థల కలెక్టర్ విద్యా చందన, అధికారులు తట్టలతో మట్టి ఎత్తి పోశారు. ఈసందర్భంగా కలెక్టర్ గుంతల నిర్మాణానికి వేసవినే మంచి తరుణమని, ఈ కాలంలో తవ్వకుంటే..వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకించవచ్చని, భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పట్టణాలు, గ్రామాల్లో ఇంట్లో ఇంకుడు గుంత తవ్వుకుంటే మంచిదని అన్నారు. ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టాలంటే ఇంకుడు గుంత తప్పని సరిగా నిర్మించాలన్నారు. బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్, మోరంపల్లిబంజర్ పిహెచ్‌సి సెంటర్, నాగినేనిప్రోలురెడ్డిపాలెంలోని హైస్కూల్, అంగన్వాడీ సెంటర్లను కలెక్టర్ స్వయంగా పలుగు, పారా పట్టి ఇంకుడు గుంతను తవ్వి అందరిని ప్రోత్సహించారు. అనంతరం కలెక్టర్ నాగినేనిప్రోలురెడ్డిపాలెం పంచాయితీలోని నర్సరీని పరిశీలించి, లక్ష్మీపురంలోని ఉపాధి హామీ ద్వారా మునగ సాగును కూడా పరిశీలించి చాలా బాగుందని మెచ్చుకున్నారు. సారపాకలోని పాఠశాల పిల్లల ఏక రూప దుస్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి మే నెల చివరి నాటికి ఏక రూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జములారెడ్డి, ఎంఈవో ఎదు సింహా రాజు, ఏపీవో విజయలక్ష్మి, ఎంపీవో బాలయ్య, పంచాయితీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ ఫాస్టర్స్ అసోసియేష్ వారి ఆధ్వర్యంలో స్థానిక రెడ్డి గార్డెన్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం మండుటెండల దృష్ట్యా పాదచారులు, వాహనదారుల దాహర్తిని తీర్చేందుకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రిస్టియన్ అసోసియేషన్ మధిర మండల అధ్యక్షులు డి.జోసెఫ్ జైకుమార్, కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ,, చిలువేరు బుచ్చిరామయ్య, బిట్రా ఉద్దండయ్యా, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల పోడు భూములకు పట్టాలివ్వాలి

**-సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని చెరుకుపల్లి సమీపంలో గల తుమ్మల నగర్ గ్రామాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. గత 35 సంవత్సరాలుగా గిరిజనులు పోడు కొట్టి సాగు చేసుకుంటున్న భూములను గత టిఆర్ఎస్ ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాల పేరుతో ఊడగొట్టిందని, పేద గిరిజనులైన వారి పట్ల ఫారెస్ట్ అధికారులు కనీసం మానవత్వం మరిచి సాగు చేసుకుంటున్న భూముల్లో మొక్కలు నాటడానికి ప్రయత్నిస్తే గిరిజనులు అడ్డుకున్నారని వారిపై కేసులు పెట్టారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద్ సమక్షంలో కలెక్టర్ వివరించారు. స్పందించిన కలెక్టర్ అట్టి భూములపై విచారణ జరిపి గిరిజనులకు చెందే విధంగా చర్యలు తీసుకుంటామని, ఫారెస్ట్ అధికారులు అతిగా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తప్పవని, గిరిజనులకు మనోధైర్యం కల్పించి భరోసా ఇచ్చినట్లు దండు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం, గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం కృష్ణయ్య, తాటి రాజమ్మ, భద్రమ్మ, రాజు, కూరం భద్రమ్మ, రాధ, 20 మందికి పైగా గిరిజనులున్నారు.

# గుంతలు పూడ్చి ప్రజల ఇబ్బందులు తొలగించండి

**- సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందని వెంటనే వాటిని పూడ్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా తెలిపారు. రహదారికి మరమ్మతులు నిర్వహించాలని శనివారం సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని మమత రోడ్డు కొత్తగూడెం క్రాస్ రోడ్డు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జానిమియా మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందన్నారు. చినుకుపడిందంటే ఆ ప్రాంత మంత చిత్తడిగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ దారి వెంబడి ప్రయాణిస్తున్న ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు మాత్రం గుర్తించడం లేదని ఆయన ఆరోపించారు. మూడు రహదారుల కూడలి సెంటరైనా ఈ ప్రాంతంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రహదారిలో వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. వెంటనే గుంతలు పూడ్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, నాయకులు వరద నర్సింహారావు, మాలకొండయ్య, మాదుగుల నాగేశ్వరరావు, సిద్ది శ్రీనివాసరావు, కారం సామెలు, శీలం నాగేశ్వరరావు, రామకృష్ణ, శ్రీరాం, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని విద్యతో జయించాడు

**బాల్యం నుండి ఇంటర్మీడియెట్ వరకు హాస్టల్‌లో చదువు**
**- అదేహాస్టల్‌కు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా తిమ్మిడి నాగరాజు**



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** కృషి ఉంటే మనుషులు రుషులవుతారు అన్న ఓ కవి మాటను సార్ధకతం చేసి నిరూపించాడు మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికి చెందిన తిమ్మిడి నాగరాజు. బాల్యం నుండి మొదలుకుని ఇంటర్మీడియేట్ వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించాడు. ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ టిజిపిఎస్సీ ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాల్లో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన తిమ్మిడి నాగరాజు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఉద్యోగానికి ఎంపికయ్యాడు. తిమ్మిడి నాగరాజు మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ నందు ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నారు. పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ , ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్‌బిజి ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం పిజి ఎంట్రన్స్‌లో ఉత్తమైన ర్యాంకు సాధించి హైద్రాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో పిహెచ్‌డి పూర్తి చేసి 2023లో డాక్టర్ రేట్ పట్టా పొందారు. అనంతరం జూన్ 2023లో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లోని కాజిపేటలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగం చేస్తున్నాడు. ఈ తరుణంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ టిజిపిఎస్సీ పరీక్ష రాసి సాంఘిక వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఉద్యోగం పొందాడు. ఈ సందర్భంగా తిమ్మిడి నాగరాజు మాట్లాడతూ పేద దళిత కుటుంబానికి చెందిన తాను తల్లిదండ్రుల తిమ్మిడి వెంకన్న, సుభద్ర, బాబాయి తిమ్మిడి హన్మంతరావు ప్రోత్సాహం, సహకారంతో ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. తాను చదువుకున్న సంక్షేమ హాస్టల్‌కు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఉద్యోగం రావటం చాలా సంతోషంగా ఉందన్నారు.

# ఘనంగా ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం శేషగిరి భవన్లో శనివారం నాడు ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా పాల్గొని పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 1959 మే 3 వ తారీఖున న్యూఢిల్లీలో ఏఐవైఎఫ్ ఆవిర్భవించిందని ఈ 66 సంవత్సరాల్లో అనేక పోరాటాలు నిర్వహించారని 18 సంవత్సరాలు వయసు కలిగి ఉన్న వారికి ఓటు హక్కు కల్పించిన ఘనత యువజన సంఘానికి ఉందని విద్యా వైద్యం ఉపాధి కోసం అనేక పోరాటాలు చేసి నా ఘనత ఏఐవైఎఫ్ కి ఉందని ఆయన అన్నారు. దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలపై గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు యువత పోరాటాలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దాంట్లో ప్రధాన పాత్ర పోషించాలని అదే విధంగా బెనీగా పార్లమెంట్లో భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ స్కీంను చట్టంగా అమలు చేయాలని యువత ఉద్యమ బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఒకవైపు నరేంద్ర మోడీ పాలన మత ఉద్దేశాలను రెచ్చగొడుతూ మతాల మధ్య కులాల మధ్య చిచ్చులు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని నరేంద్ర మోడీని గద్దదింపే దాంట్లో యువత ప్రధాన పాత్ర పోషించాలని ఆయన సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు బాజోజు రవికుమార్, ఈ వైఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఖయ్యూం, ఏఐవైఎఫ్ నాయకులు ఎస్కే రసూల్, పారిపర్తి రాజు, ప్రసాద్, గణేష్, హరినాథ్, ఇమ్రాన్, సమీర్ హరి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌విసి ఆసుపత్రి తనిఖీ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** అర్హత లేని డాక్టర్ తన ఆసుపత్రిలో అమాయక వివాహితకు ఆపరేషన్ చేసి నిలువు నా ప్రాణం తీశాడు. వైద్యుడు చేసిన పనిని తోటి వైద్యులు సైతం సమర్ధించేలా కొమ్ము కాశారు. గురువారం పట్టణంలోని ఎస్ వి సి ఆసుపత్రిలో జరిగిన వివాహిత మృతిపై పలు పత్రికలలో కథనాలు రావడంతో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సీతారం శనివారం ఆసుపత్రిని తనిఖీ చేసి విచారణ చేపట్టారు. ఆసుపత్రి తనిఖీలు విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. డాక్టర్ హర్షిత్ సరికొండ కేవలం ఎంబిబిఎస్ డాక్టర్ మాత్రమేనని అతనికి ఆపరేషన్ చేసేందుకు అర్హత లేదని తెలిపారు. ఎస్వీసీ ఆసుపత్రికి ఆపరేషన్ థియేటర్ అనుమతి లేదని, నామ్స్ కి వ్యతిరేకంగా ఉన్న ఆపరేషన్ థియేటర్ ను నేటి నుండి పూర్తిగా మూసేయాలని ఆదేశాలు జారి చేశారు. ఆసుపత్రి లో ఎక్స్పైరీ అయిన మందులు ఉండటం పై డ్రగ్ ఇన్స్పెక్టర్ కు కంప్లైంట్ చేస్తామని తెలిపారు. మహిళ మృతిపై ఆపరేషన్ చేసిన వైద్యుల వద్ద నుండి వివరణ తీసుకుని జిల్లా వైద్యాధికారికి జిల్లా కలెక్టర్‌కు పూర్తి నివేదిక అందిస్తామని తెలిపారు.